ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
జూన్ 3, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# పదేళ్లలో ట్రిలియన్ ఎకానమీ..

2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ: రేవంత్

ఆ దిశగా ప్రణాళికలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన

ప్రజా ఆలోచనలే ఆచరణగా ప్రజా ప్రభుత్వం ముందుకు..

పదేళ్లలో నాశనమైన వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నాం

అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

సన్న బియ్యం ఓ ట్రెండ్ సెట్టర్.. పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రం..

తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి ప్రసంగం

పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన సీఎం

ముఖ్యఅతిథిగా హాజరైన జపాన్ కితాక్యూషు నగర మేయర్ టకేచి

కవులు, కళాకారులకు రూ.కోటి చొప్పున పురస్కారం



హైదరాబాద్: స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణ అగ్రభాగాన నిలువనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్-2047 నినాదంతో పదేళ్లలో రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్ది, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశంలోనే గాక ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నంలో ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం సీఎం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

'రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కట్టు బానిసత్వాన్ని తెలంగాణ సమాజం సహించదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. మేము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఆ వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నాం. ప్రజా ఆలోచనలే ఆచరణగా ముందుకు సాగుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, హెచ్‌ఆర్సీ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే బాధ్యతను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం

(మిగతా 2వ పేజీలో)



## కాళేశ్వరం కమిషన్‌కు కెసిఆర్ విజ్ఞప్తి.. విచారణ తేదీ మార్పు



## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం: ఈటల



## నోటీస్ కాదు.. నన్ను సస్పెండ్ చేయండి: ఎమ్మెల్యే రాజాసింగ్



# పాలనలో లోపాలను కవులు ఎత్తిచూపాలి

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్ : కవులు, సాహితీవేత్తలు పాలనలో లోపాలను ఎత్తిచూపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ గడ్డలోనే ధిక్కారం ఉంటుందని.. అదే స్థాయిలో ప్రేమ కూడా ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో సోమవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కెరటాలు కవి సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్న పిల్లలు బతుకమ్మ పాటలు నేర్చుకుంటేనే తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, వైభవం, విశిష్టత వందల ఏళ్లు నిలిచి ఉంటుందని తెలంగాణ జాగృతి పని చేసిందని గుర్తు చేశారు. యువ కవుల రచనలతో తెలంగాణ సాహిత్యం వందల ఏళ్లు వర్ధిల్లుతుందని యువ కవి సమ్మేళనం అన్ని భాషల్లో నిర్వహించామని పేర్కొన్నారు. 35 ఏళ్లలోపు కవులు ఈ సమ్మేళనంలో పాల్గొని కవితాగానం చేశారని తెలిపారు. కెసిఆర్ దిక్సూచీలా, దారిదీపంలా నిలబడి ఉద్యమ దిశానిర్దేశం చేశారని.. ఆయన సాగించిన పోరాటాలు, వందలాది మంది త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న రోజు ఈ రోజు అని పేర్కొన్నారు. కవులు ఏ పాలకుడి ముందు తలవంచకూడదని.. పాలనలో లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపాలన్నారు. పాలకుడి స్థానంలో ఎవరున్నా కవులు, సాహితీవేత్తలు ఈ పని చేయాలని సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా నిజాన్ని నిర్భయంగా చెప్పేవాడే కవి అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సాగించిన పోరాటం, అమరుల త్యాగాలు, ఈ ప్రాంతం ఉమ్మడి రాష్ట్రంలో దగా పడిన వైనాన్ని కవులు, సాహితీవేత్తలు అద్భుతంగా చెప్పారని గుర్తు చేశారు. రేపటి తెలంగాణ అభివృద్ధి, వికాసం కోసం సాహిత్య సృజన కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వనరులను పరిరక్షించుకోవాలన్నా, (మిగతా 2వ పేజీలో)

# ఉద్యమ ప్రముఖులకు నగదు పురస్కారం

తొమ్మిది మందికి రూ. కోటి చొప్పున చెక్కులు అందజేత

పురస్కార గ్రహీతల్లో అందెశ్రీ, జయరాజు, సుద్దాల అశోక్‌తేజ, ఎక్కా యాదగిరి, పాశం యాదగిరి

గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి, గోరటి వెంకన్న తరపున పురస్కారం అందుకున్న కుటుంబ సభ్యులు





# ఒట్టేసి చెబుతున్నా తెలంగాణ అభివృద్ధి నా బాధ్యత: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రా న్ని తిరిగి అభివృద్ధి వైపు నడిపించడం భారతీయ జనతాపార్టీకే సాధ్యమని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నీతి, నిజాయితీతో అభివృద్ధి సాధిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శా ఖా మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశా రు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా, అభివృద్ధి చేస్తామని ఒట్టేసి చెబుతూ తెలంగాణ రా ష్ట్రాన్ని నీతి, నిజాయితీతో, అంకితభావంతో అభివృద్ధి చేస్తామని, ఇది బి జెపి మాట అని హామీ ఇచ్చారు. కేసీఆర్ కుటుంబపాలన,బీఆర్ఎస్, కాం గ్రెస్‌ల దోపిడీ పాలనకు తెరదించాల ని, రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరాల ని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఉదయం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కిషన్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బీజేపీ అన్ని జిల్లాల్లో ఉత్సాహంగా, ఘనంగా జరుపుకుంటోందన్నారు. తెలంగాణ ప్రజలందరికీ బీజేపీ తరపున

(మిగతా 2వ పేజీలో)

పదేళ్లలో తెంగాణ రాష్ట్రాన్ని మోస్ట్ సక్సెస్‌ఫుల్

# స్టార్టప్ స్టేట్‌గా తీర్చిదిద్దాం

స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇంతటి ఘనత సాధించిన ఏకైక రాష్ట్రం తెలంగాణే

మళ్లీ మూడేళ్లలో తిరిగి అధికారంలోకి వస్తాం

డల్లాస్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో కెటిఆర్



హైదరాబాద్ : 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో సాధించిన తెలంగాణ రాష్ట్రం, ఉద్యమ రథసారథి కెసిఆర్ పాలనలో కేవలం పదేళ్ల వ్యవధిలోనే దేశంలోనే నెంబర్ వన్ స్టేట్‌గా ఎదిగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు అన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మోస్ట్ సక్సెస్ ఫుల్ స్టార్టప్ స్టేట్‌గా తెలంగాణ నిలిచిందని, ఇంత అమోఘమైన అభివృద్ధిని సాధించిన రాష్ట్రం దేశంలోనే మరొకటి లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణను అద్భుత అవకాశాల అక్షయపాత్రగా, ఇండియాకే ఎకనామిక్ ఇంజన్‌గా తీర్చిదిద్దిన ఘనత

(మిగతా 2వ పేజీలో)



## ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2 : జగిత్యాల జిల్లా రాయికల్ షెడ్యూల్ కులాల బాలుర వసతిగృహం లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ ఆదేశాల మేరకు అర్హులైన బాలురు అడ్మిషన్ పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారి రాగుల రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతి నుంచి 10 వ తరగతి చదువుతున్న బాలురు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. వసతి గృహంలో నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్, బెడ్ షీట్స్, నాలుగు జతల డ్రస్సులు, 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు, ప్రతి విద్యార్థికి నెలకు మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు 150 రూపాయలు మరియు ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 200 రూపాయలు సబ్బుల బిల్లుల రూపంలో ఉచితంగా అందించబడును అన్నారు. వసతి గృహంలో టీవీ, గీజర్, బంకర్ బెడ్స్ పరుపులు, ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం కలదని నాణ్యమైన రుచికరమైన భోజన వసతితో పాటు స్కాలర్షిప్ సౌకర్యం కూడా కల్పించబడినది అని తెలిపారు. ఇతర వివరాలకు వసతిగృహం లో నేరుగా సంప్రదించాలని లేదా 9849399243 కు సంప్రదించాలని కోరారు.



## రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు, కళాకారుల కన్నీళ్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2 : తెలంగాణ తెచ్చుకుని 11 ఏళ్లు గడిచిన రాష్ట్ర సాధన కోసం ఎన్నో ధూంధాం వేదికలపై పాటలు పాడి దీక్షలు చేసి కాలికి గజ కట్టుకొని రాష్ట్ర సాధన పోరులో ముందు వరుసలో ఉండి కొట్లాడిన మా ఉద్యమ కళాకారులకు కన్నీళ్లే మిగిలాయి. రాష్ట్ర సాధనలో చదువును భార్య పిల్లలను అందర్నీ వదిలి సమయాన్ని కోల్పోయాము పాటే ప్రాణంగా ఆటే ఊపిరిగా బ్రతుకుతున్నాము. మాలాంటి వాళ్లకు తెలంగాణ రాష్ట్రం వస్తే బ్రతుకు బాగుపడుతుందని ఎన్నో కలలు కంటే ఇప్పటికి కూడా ఆదుకునే వారు కరువయ్యారు. కొందరికి సంబరం అయితే ఎందరికో బాధని కలిగిస్తుంది. ఇకనైనా ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని కోరుతున్నాము. చాలామంది కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందుల్లో ప్రాణాలను కోల్పోయారు. అటువంటి పరిస్థితి మరొక ఉద్యమ కళాకారులకు రావద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నియోజకవర్గం లోని మండలంలో ఉద్యమ కళాకారులకు వచ్చే ఇందిరమ్మ ఇల్లు మరియు రాజు వికాసం లోన్ అందరికీ మంజూరు చేయవలసిందిగా స్థానిక అధికారులు నాయకులు ఆదుకోవాల్సిందిగా తెలంగాణ ఉద్యమ కళాకారులు జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర్ నాయక్ కోరారు.

# రైతులు ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2 : లోహియా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై 'బంగారు రైతు' అవగాహన కార్యక్రమాన్ని కిష్టంపేట లో అదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోహియా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ సంస్థ ప్రతినిధులు హాజరై మాట్లాడారు. కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని అన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ పాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని వారు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22,500 రూపాయల సబ్సిడీ బిందు సేద్యం కోసం అందిస్తుందని వివరించారు. ఆయిల్ పామ్ ద్వారా రైతులు లాభాలను ఆర్జించవచ్చని అన్నారు. జిల్లాలో విలేజ్ అవుట్ రీచ్ కార్యక్రమం ద్వారా ప్రతి రైతును కలిసి బంగారు రైతుగా మార్చేందుకు లోహియా గ్రూపు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఆయిల్పామ్ పంటసాగు చేసే రైతులకు గోల్డ్ స్కీమ్, బంపర్ లక్కీడ్రా గురించి రైతులకు వివరించారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేటలో సెప్టెంబరు 4వ తేదీన ఫ్యాక్టరీ శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆయిల్పామ్ సాగు ద్వారా ఏడాదికి 2.5 లక్షల నుంచి 4 లక్షల ఆదాయం పొందవచ్చన్నారు.



అనంతరం ఆయిల్ ఫార్మ్ రైతులను మరియు కొత్తగా ఆయిల్ ఫార్మ్ కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులను ఈ సందర్భంగా లోహియా గ్రూప్ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో లోహియా సంస్థ ప్రతినిధులు, కిష్టంపేట, రైతులు, నాయకులు తదితరులు



## భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 02 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ చేతుల మీదుగా జెండావిష్కరణ చేయడం జరిగింది. జాతీయ జెండాకు అభివాదం చేశారు. తనంతరం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలు,శాంతియుతంగా తెలంగాణ స్వరాష్ట్రం కోసం జరిపిన పోరాట పటిమ దేశానికే గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి అల్మాస్ పేట కిష్టయ్య, ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉ డుగు మల్లేష్ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, సుర్వి మల్లేష్ గౌడ్, పల్లే శ్రీనివాస్ రెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 02 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ మహంతి వైష్ణవి చేతుల మీద జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బార్ అసోసియేషన్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు పౌరులందరికీ సహాయ సహకారాలు ఉండాలని కోరారు. అందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కాలంలో జైలు జీవితం గడిపిన న్యాయవాది తాడూరి పరమేష్ గారికి బార్ సోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి,కోశాధికారి జల్ల రమేష్, లైబ్రరీ సెక్రెటరీ దేశగొని శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూంపాషా, ఏజిపి మక్తల నరసింహ మాజీ అధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి,కానుగు వెంకటయ్య, పిట్టల బిక్షమయ్య,గంగాదేవి రవీందర్, చామట్ల జంగయ్య, రాఘవేంద్ర, శ్రీకాంత్,కోర్టు సిబ్బంది,పోలీసు, తదితరులు పాల్గొన్నారు.



## ఎందరో అమరుల త్యాగాల ఫలితం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 02 : అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. తనంతరం జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. సంబడ వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వడంతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు ప్రకటన తప్పలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, సప్పిడి సంజీవరెడ్డి,శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వినరసింహ గౌడ్, బొంగు జంగయ్య గౌడ్, చింతల సాయిలు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు-నగదుతోపాటు ప్రశంసాపత్రం అందిస్తా.!

### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ప్రకటన



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 2024- 25 విద్యా సంవత్సరంలో ఇటీవల ప్రకటించిన 10 వ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రం అందిస్తానని తెలిపారు, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని అన్నారు విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధిస్తారని, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు రాపర్తి సురేష్ గౌడ్



## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 02 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చౌటుప్పల్ మండల కేంద్రంలోని బీజేపీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దూడల భిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉబ్బు బుచ్చయ్య, నాటి మల్లేశం గౌడ్, ఉదరి దివ్య, పబ్బతి శేఖర్ గౌడ్, యాస అశోక్ రెడ్డి, అల్మాసిపేట గౌతం, బర్మా నాగరాణి, కనుగు శేఖర్, వనం సత్యనారాయణ, వనం ధనంజయ,కట్ట కృష్ణ, కొయ్యడి స్వామి గౌడ్,ఉదరి ప్రసాద్, మొర నాగేష్, నామాని నరేష్ పాల్గొన్నారు.



## తార్నాక డివిజన్ లో జాతీయ జెండాను ఎగురవేసిన ఆలకుంట హరి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2.... తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తార్నాక డివిజన్లో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు 14 ఏళ్ల కొట్లాడి మలిదశ ఉద్యమంతో నిజం చేసి ఉద్యమ నాయకులు మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్వరా ష్ట్రనీ సాధించుకొని గత 10 ఏళ్లలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిన మన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ లాలాపేట లోని లేబర్ అడ్డలో జాతీయ జెండాను టిఆర్ఎస్ గ్రేట్ యూత్ అధ్యక్షులు ఆలకుంట హరి ఆవిష్కరించారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూరెళ్ళి నాగరాజుగౌడ్, రాజలింగం, మల్లికార్జున్, రాజేష్ వైష్ణవ్,ఎర్ర నాగు,డెంజిల్,నాచారం బలరాం, పరశురామ్,మధు,జింకల మలేష్, రాజు, శ్రీను, ప్రదీప్, ఖాజా,ఆలకుంట అరుణ్ కుమార్,ఆలకుంట కుమార్, గండికోట చెందర్,మహిళా లీడర్స్ వనజా, శైలజ, లత, విద్య, పాల్గొన్నారు.

# మినీ శిల్పారామం రూపకర్త నిర్మాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

## కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామన్నారు వారు ఏర్పాటు చేసిన పనులను ఓపెనింగ్లా..!

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఫైర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలంలో రాయగిరి చెరువు వద్ద సకల హంగులతో ఏర్పాటు బీఆర్ఎస్ హయాంలో రూ.5 కోట్లతో రెండెకరాల్లో రూపుదిద్దుకున్న వైనం, కెసిఆర్ ఆనవాళ్లను తుడిచేస్తామన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మినీ శిల్పారామాన్ని ప్రారంభించారు ఈ ఆనవాళ్లు ఎవరివో తెలుసుకోవాలి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని ప్రపంచమే అబ్బురపడేలా తీర్చిదిద్దిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్..చుట్టుపక్కల ప్రకృతి సంపదను అదేరీతిలో మహాద్భుతం గా రూపొందించారు. ఆయన కలల రూపమే రాయగిరి చెరువుపై కొలువుదీరిన 'మినీ శిల్పారామం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైటీడీఏ నిధులు రూ.5 కోట్లతో రెండెకరాల్లో కొలువుదీరిన శిల్పారామం. దాన్ని ప్రారంభించడం కూడా సంతోషమే అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్.









## ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 02 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రభుత్వ కార్యాలయాల్లో కమిషనర్ చేతుల మీదుగా జాతీయ జెండా ను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాల యంలో తహసీల్దార్ కార్యాలయం,ఆర్డీవో కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ ట్రాఫిక్ కార్యాలయం,కార్యాలయాలల్లో జాతీయ పతాకాన్ని ఎగర వేయడం జరిగింది.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలెక్టర్ తో పాటు అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు భువనగిరి పట్టణ కేంద్రంలో పలు పార్టీల కార్యాలయంలో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలనుపరిష్కరించారు తెలంగాణ అమరుల ప్రాణ త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆనాటి ఉద్యమ రోజుల్ని గుర్తు చేసుకున్నారు



**భువనగిరి పట్టణ కేంద్రంలో భువనగిరి జోన్ డిసిపి కార్యాలయంలో డీసీపీ అక్షాంశ్ యాదవ్. జాతీయ జెండాను ఆవిష్కరించి, ఆయన గౌరవ వందనం స్వీకరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యేలు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, హాజరై జాతీయ జెండాకు అభివాదం చేశారు అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలు, శాంతియుతంగా తెలంగాణ స్వరాష్ట్రం కోసం జరిపిన పోరాట పటిమ దేశానికే గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవనగిరి బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు జనగాం పాండు,యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ జూన్ 2 60 ఏళ్ల కల నిజమైన రోజు అని దశాబ్దాల ఆశయాలు, ఆశలు, ఆకాంక్షలు, కలలు ఫలించిన రోజు అని అన్నారు అస భ్యల సుసాధ్యం చేయడమే కెసిఆర్ పోరాటం తెగింపు అని అన్నారు తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆనాటి ఉద్యమ రోజులను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్ గ్రామ సెక్రెటరీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





**సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు పాండురంగ నాయక్, సర్వేల్ సర్పంచ్ కట్టెల బిక్షపతి , గుజ్జ సర్పంచ్ మైల యాదవ రెడ్డి, కొత్తగూడెం సర్పంచ్ శేఖర్ రెడ్డి, లింగవారిగూడెం సర్పంచ్ సురేష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విచ్చేసి సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు.**

# డాలస్ సభ విజయవంతం.. జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించిన ఎన్ఆర్ఐలు

### ముగింపు సభ ఉపన్యాసం చేసిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్





హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : అమెరికాలోని డాలస్లో నిర్వహించిన సభకూ జనం పోటెత్తారు. దేశం కాని దేశంలో సభను నిర్వహించినప్పటికీ ఎన్ఆర్ఐలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డాక్టర్ పెప్పర్ ఎరీనాలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు అమెరికావ్యాప్తంగా నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తరలివచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలతో సభాస్థలి గులాబీ మయమైంది. జై తెలంగాణా నినాదాలతో సభా ప్రాంగణం మారుమ్రోగింది. కేటీఆర్ స్పీచ్‌కు మంచి స్పందన లభించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, పాల్గొన్నారు నల్లగొండ జిల్లా ఎన్నారైలు జిల్లా నాయకులను కలిసి ఆప్యాయంగా పలకరించారు, ఎన్ఆర్ఐలను ఉద్దేశించి కేటీఆర్ అన్నప్పుడు చప్పట్లతో మారుమ్రోగింది. తెలంగాణా నినాదాన్ని గట్టిగా-గర్వంగా చాటిచెప్పాలని చెప్పడంతో సంబురపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ అమెరికా విభాగం అధ్యక్షుడు తన్నీరు మహేష్ స్వాగతోపన్యాసం చేశారు. ముగింపు సభ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సభ విజయవంతం చేసిన ఎన్నారై సభికులకు ధన్యవాదాలు తెలిపారు

# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ అవతారాణం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ మరియు ముఖ్య నాయకులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఆవరణలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మన్ అరేఖపూడి గాంధీ ఆధ్వర్యంలో తదితర కార్పొరేటర్లతో ముఖ్య నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీలోని రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో, ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ వారి ఆహ్వానానికి ఆరంభ టౌన్షిప్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్ర సాధనకోసం భావజాలవ్యాప్తి సాగించి తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను సకలజనులకు బోధించి., పోరాటంలో సబ్బండ వర్గాలను సమీకరించి అనేక వ్యూహాలను ఎత్తుగడలను అమలుపరిచి కేంద్రాన్ని కదిలించి, తెలంగాణకు సానుకూలంగా దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీలను ఒప్పించి, తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సందర్భాలని రాగం నాగేందర్ యాదవ్ గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కొండల్ రెడ్డి, కే రాంచందర్, ప్రొఫెసర్ పసునూరి రవీందర్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, పిల్లి యాదగిరి, షఫీ, సుధాకర్ రెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు : మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నీ మసీద్ బండ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మారబోయిన రవి యాదవ్ జాతీయ జెండా ను ఎగిరేసిన అనంతరం మసీద్ బండ చౌరస్తా లో బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ జెండా ను ఎగిరేసిన మారబోయిన రవి యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన అమరవీరులను గుర్తుకు చేసుకుంటూ వాళ్ల బలిదానం వృధా కాలేదని ప్రతి ఒక్క పోరాట వీరుడి రక్తంతోనే తెచ్చుకున్న తెలంగాణ 4 కోట్ల ప్రజల ఆకాంక్షలకు, వేలాది మంది ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అని అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని, అభివృద్ధి పథంలో దూసుకెళ్ళాలని ఆకాంక్షిస్తూ, తెలంగా రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరులకు ఘన నివాళులు అర్పిస్తున్నాము. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు, మహిళలు, యువత,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికలో షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

చందానగర్ వార్త మిర్రర్ : చందా నగర్ డివిజన్ పరిధిలోని తారానగర్ స్మశాన వాటికలో షెడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన పనులు ప్రారంభం అయ్యాయి. స్మశాన వాటికలో దింపుడు కెల్లం నిర్వహించే ప్రాంతంలో షెడ్డు లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న స్థానికులు కొండ విజయ్ , మారం వేంకట్, రెడ్డి ప్రవీణ్ రెడ్డి లు రూ 1,20,000 లక్షలతో షెడ్డు నిర్మాణ చేపట్టడం కోసం ముందుకు రావడం జరిగింది. ఇట్టి నిర్మాణ పనులను సోమవారం చందానగర్ డివిజన్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఓర్సు వేంకటేశ్వర్లు, నరేందర్ భల్లా శాంతి భూషణ్ రెడ్డి, మల్లేశ్ యాదవ్, సందీప్ గుప్తా, శేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి , రవీందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు .



## శిల్పారామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా పేరిణి , భరతనాట్యం, ఒడిసి, కథక్, సంబల్పూరి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీ పేరిణి సంతోష్ శిశయ్ బృందం పుష్పాంజలి, బ్రహ్మ గద్యం, దేవి కైవారం,శ్రీమన్మహారాజా , దేవి స్తుతి , శబ్ద పల్లవి అంశాలను ప్రదర్శించారు. శ్రీమతి అస్మిత కాలే శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శనలో శ్రీ విఘ్న రాజాం భజే, శివ శంకర, చంద్ర చూడ, శివ తాండవం, భాగ్యదా లక్ష్మి అంశాలను ప్రదర్శించారు. శ్రీమతి అర్చన మిశ్ర శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో నృత్య సంగీత్, మధురాష్టకం, సర్గం అంశాలను ప్రదర్శించారు. శ్రీమతి సుస్మిత మిశ్ర శిష్య బృందం హంసధ్వని పల్లవి , మాతంగి ధ్యానం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి సుచిస్మితా బృందం సంబల్పూరి జానపద నృత్యం తో అలరించారు.



## ఆర్.బి.ఆర్ అపార్ట్మెంట్స్ మియాపూర్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ ఆర్. బి. ఆర్ అపార్ట్మెంట్స్ వద్ద యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు టీం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మియాపూర్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆర్ బి ఆర్ నివాసితులు మరియు సంఘ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడతూ ఈ కార్యక్రమం మన గొప్ప రాష్ట్ర ఐక్యత, గర్వం మరియు పురోగతిని సూచిస్తూ ఆనందకరమైన కేక్ కట్ వేడుక మరియు స్వీట్లు పంపిణీతో గుర్తించబడింది. బలమైన మరియు మరింత శక్తివంతమైన తెలంగాణ కోసం కలిసి పనిచేయడం కొనసాగిద్దాం అని ఆయన తెలిపారు.

# యాదాద్రి మినీ శిల్పారామం మరో మణిహారంగా మారింది!

## మినీ శిల్పారామం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి -ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం రాయగిరి చెరువు వద్ద 2 కోట్ల వ్యాయామంతో నిర్మించిన మినీ శిల్పారామం ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు యాదగిరిగుట్ట పరిధిలో నిర్మించిన మినీ శిల్పారామం మరో మణిహారంగా మారింది. రాయగిరి చెరువు వద్ద రెండు ఎకరాల్లో రూ. 2 కోట్ల తో భక్తులు సేదతీరేలా పార్కులు, గ్రీనరీ, చిన్న పిల్లల ఆటల ప్రాంగణం, కుటీరాల సదుపాయం కల్పించారు. వాటర్ బెడ్స్, ఫౌంటెయిన్లు, బోటింగ్, వ్యూపాయింట్, ఫుడ్‌కోర్టు, లాన్ తదితర వసతులు కనువిందు చేస్తున్నాయి. రాత్రి వేళ లైటింగ్ ఏర్పాటు చేశారు. చేనేత, హస్తకళల స్టాళ్లు, సాండ్ స్టోన్ శిల్పాలు ఆకట్టుకుంటున్నాయి. వీటిని కేసీఆర్ కట్టించడంతో వెంటనే ప్రారంభించడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మనసు రాలేదు. అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత రావడంతో ఏడాదిన్నర తర్వాత ప్రారంభోత్సవానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు



## ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఫార్మేషన్ డే వేడుకలు

మిర్యాలగూడ జూన్ 2:-(వార్తమిర్రర్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మిర్యాలగూడలోనీ ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్పి క్యాంపులోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నివాళులర్పించి జాతీయ పతాకాన్ని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టరేట్ లో సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, పోలీస్ సబ్ డివిజన్ లో డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ, మున్సిపాలిటిలో కమిషనర్ ఎండీయూసుఫ్, మండల పరిషత్ లో ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, విద్యుత్ డివిజన్ లో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరథ్, మిర్యాలగూడ, దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాలల్లో ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్.వీరాస్వామి, ఆర్టీసీ డిపోలో డిఎం రామ్మోహన్ రెడ్డి, ఒన్, టూ టౌన్, రూరల్ పోలీసు స్టేషన్ లలో ఇన్స్పెక్టర్లు సిహెచ్.మొతిరాం, సోమనర్సయ్య, పిఎన్డీ ప్రసాద్ లు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.



## ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా మాజీ మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2.... మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి కాటం శివ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో మొక్కలు నాటి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి కాటం శివ మాట్లాడుతూ హరీష్ రావు, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రపోషించారాని తెలంగాణ సాధన కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడారు సాధించిన తెలంగాణలో ఇరిగేషన్ మంత్రిగా దేశానికే ఆదర్శమైన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలక భూమిక పోషించి బంగారు తెలంగాణ నిర్మాణానికి బాటలు వేశారన్నారు. అలాగే ఆరోగ్యశాఖ మంత్రిగా పేద ప్రజల మన్నలను పొందారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ పని రాక్షసుడుగా పేరు పొందారు ప్రస్తుతం ప్రతిపక్షంలో నిత్యం ప్రజాసమస్యలపై కాంగ్రెస్ కుట్రలపై అడుగడుగునా ప్రజాపక్షమై పోరాడుతున్న యోధుడు హరీష్ అని శివ హరీష్ రావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కే.జంగయ్య, నాగారం ప్రశాంత్, మిథున్,శ్రీకాంత్ ముదిరాజ్,నాగేందర్,అవినాష్, రాకేష్, గోపాల్ నాయక్,శరత్,ప్రసాద్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ , జూన్ 2:-( వార్త మిర్రర్) : అమరుల బలిదానం, సబ్బండ వర్ణాల యోగదానం, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, కెసిఆర్ ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటాలకు వందనాలు సమర్పించి జాతీయ జెండా, బిఆర్ఎస్ పార్టీ జెండాలను భాస్కర్ రావు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ డి. చిట్టిబాబు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, ఎండి.మాజీద్, బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్ ఖాన్, మాజీ కౌన్సిలర్ కుర్ర చైతన్య, నల్లగంతుల నాగభూషణం, మహిళా అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల పద్మ, మహిళా కోదాటి రమా, మహిళా నాయకులు ధనమ్మ, చిత్రం ఉమా, స్వర్ణలత, రాధ, బుజ్జి, పార్టీ మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మేళలో విశేష స్పందన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ను పురస్కరించుకొని రాయికల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పట్టణ పేదరిక నిర్మూల సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్థానిక స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాగి జావ, జొన్న జావ, మినప వడలు, పచ్చళ్ళు, చీరలు, మగ్గం వర్క్ బ్లౌజ్ పీసెస్, జనరల్ స్టోర్ ఉత్పత్తులు వంటి అనేక వస్తువులు ప్రదర్శించబడ్డాయి. ఈ మేళ ద్వారా మహిళల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడే ఉత్పత్తులకు విస్తృతమైన ప్రాధాన్యత లభించింది. స్థానిక ప్రజలు పాల్గొని ఉత్పత్తులను కొనుగోలు చేసి మహిళలకు స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, తాజా మాజీ కౌన్సిలర్ మ్యాకల కాంతారావు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు పిప్పోజి మహేందర్ బాబు, మున్సిపల్ మేనేజర్ వెంకటి, మెప్మా టిఎంసి శరణ్య, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రణాళికతో చదవాలి... ఫలితాలు సాధించాలి!

## విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

## మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

## రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. చెన్న అనంతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2 : విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చుని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా.చెన్న అనంతం అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం పద్మశాలి కళ్యాణ మండపంలో 2024-25 విద్యా సంవత్సరం ఇటీవల ప్రకటించిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, మెడిసిన్, ఇంజనీరింగ్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 72 మంది పద్మశాలి విద్యార్థులను పద్మశాలి,"పోపా" సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహంతో పాటు, ప్రశంస పత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అతిథులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పద్మశాలి,"పోపా" సంఘాలను, దాతలు డా. చెన్న అనంతం, మచ్చ గంగాధర్, తాటిపాముల మల్లిఖార్జున్, దాసరి రామస్వామి, దాసరి కృష్ణహరి, మోర హన్మండ్లు, తుమ్మ సదశివ్, ఎలిగ్టెటి రాజకిశోర్, గుట్ట సత్యనారాయణ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పోపా అధ్యక్షులు ఎలిగ్టెటి రాజకిశోర్, గుట్ట సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్, ప్రధానకార్యదర్శి దండె గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కస్తూరి శ్రీధర్, అసోసియేట్ అధ్యక్షులు యం.ఇ.ఒ. శ్రీపతి రాఘవులు, కోరుట్ల హెల్త్ ఆర్గనైజేషన్ సభ్యులు పోపా ఉపాధ్యక్షులు కటుకం భూమేశ్వర్, ఉపాధ్యక్షులు, పోపా మజీ అధ్యక్షులు సింగని రాందాస్, పోపా సభ్యులు చిలివేరి విజయ్, తాటిపాముల రమేష్,పద్మశాలి సేవ సంఘం ప్రధానకార్యదర్శి మామిడాల లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, మహిళ సంఘం అధ్యక్షురాలు బోగ హన్మక్క తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### ::: కార్యాలయంపై జెండా ఆవిష్కరించి కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి జూన్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో దుస్తుల పంపిణీ చేసి మహబూబ్ నగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కొన్ని వేలాదిమంది అమరులు ప్రాణత్యాగం చేస్తే గాని భారతదేశానికి స్వతంత్రం రాలేదు. అదే విధంగా ఎవరు అవునన్నా కాదన్నా ఇదే సత్యం,సోనియాగాంధీ మంచి మనసుతో ఇవ్వాలని పట్టుబట్టి తెలంగాణ తీసుకొచ్చిందన్నారు.నీళ్లు నిధులు నియామకాలు 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇవన్నీ కూడా నియమించబడ్డాయి. నిధులు కూడా పూర్తిగా ఉన్నాయి. మంత్రులు అంతా కూడా పూర్తి స్థాయిలో శ్రమిస్తున్నారు. అభివృద్ధి కోసం పాటు పడుతున్నారు. కల్వకుర్తిలో రహదారి రోడ్ల కోసం ఐదు ఆరు వందల కోట్ల రూపాయలు మంజూరు చేయబడ్డాయి. అంతే కాకుండా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 50 కోట్లతో సిసి రోడ్లు డ్రైనేజీలు అన్ని విధాలుగా డెవలప్మెంట్ జరుగుతున్నాయని తెలిపారు. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ షేక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్, నాని, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయ తెలంగాణ డెయిరీ అభివృద్ధికి 100 రోజుల ప్రణాళిక: చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2.... విజయ తెలంగాణ డెయిరీ ఆవరణలో 12 వ తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరక్టర్ కె. చంద్రశేఖర్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు మౌనం పాటించి నివాళులు అర్పించారు.రాబోవు 100 రోజులో 100 విజయ తెలంగాణ డెయిరీ పార్లర్లు ఏర్పాటు లక్ష్యంగా ముందుకు పోదామని విజయ తెలంగాణ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పిలుపునిచ్చారు. పాల నాణ్యతను పెంపొందించి నాణ్యమైన పాలు తెలంగాణ ప్రజలకి అందించాలని అన్నారు. అలాగే పాల అమ్మకాలు పెంచాలని, రానున్న రోజుల్లో విజయ తెలంగాణ డెయిరీ టర్నోవర్ రూ.1500 కోట్ల లక్ష్యంగా పనిచేయాలన్నారు. మేనేజింగ్ డైరక్టర్ కె. చంద్రశేఖర్ రెడ్డి మట్లాడుతూ, రైతుల నుంచి నాణ్యమైన పాలను సేకరించి తెలంగాణ ప్రజలకు అందించడమే లక్ష్యంగా తెలంగాణ విజయ డెయిరీ ముందుకు వెళ్తుంది అని తెలిపారు. అలాగే పాల అమ్మకాలను పెంచాలని, రానున్న రోజుల్లో విజయ తెలంగాణ పాలు మరియు పాల ఉత్పత్తులు తెలంగాణలో ప్రతి ఒకరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కామేష్, దేవేందర్ కుమార్, మధుసూదన్ రావు, చీఫ్ క్వాలిటీ ఆఫీసర్ కవిత, ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడినవారికి జైలు శిక్ష: ఎస్సై మాధవరెడ్డి




కల్వకుర్తి , వార్త మిర్రర్ జూన్ 2.... కల్వకుర్తి పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా పట్టుబడ్డ షేక్ గౌస్(46) తండ్రి జూనిమియ్య, వృత్తి లారీ డ్రైవర్, హజారిగూడ,పేరూర్ మండలం,నల్గొండ జిల్లా రెండు రోజులు జైలు శిక్ష రూ"100 రూపాయలు జరిమానా విధించినట్టుగా కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు, మద్యం సేవించి నడిపితే ఎలాంటి వారినైనా శిక్ష అనుభవించాల్సిందే అంటున్నారు. కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి.

## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తల్లోజు ఆచారి



కల్వకుర్తి జూన్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని,ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో కేంద్ర ప్రభుత్వా సాకారం తో అభివృద్ధి చేసుకుంటున్నామని బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి తెలిపారు.అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ,అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శతల్లోజు ఆచారి సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని స్పష్టం చేశారు.తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని బిజెపి నేత తల్లోజు ఆచారి ఆకాంక్షించారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం అని,ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాని ప్రశంసలు కురిపిస్తున్నాయి. అని తెలిపారు.ఎప్పుడూ ఎలక్షన్స్ వచ్చిన ప్రజలు కేంద్రంలో మరియు రాష్ట్రం లో భారతీయ జనతాపార్టీ కి పట్టం కట్టడానికి సిద్ధం గా ఉన్నారని తెలిపారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మందమర్రి జూన్ 2: వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం క్యాంపు కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అంతకు ముందు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ , నాయకులు పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం 1400 మంది విద్యార్థుల ఆత్మ బలిదానా లను చూసి చలించి సోనియా గాంధీ ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినప్ప టీకి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని వారు అన్నారు. తెలంగాణ కోసం తొలిదశ ఉద్యమంలో పోరాటం చేసి తుపాకీ తూటా తాకినా లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన గొప్ప నాయకుడు కాక వెంకట స్వామి అని వారు స్పష్టం చేశారు. కాకా తనయులు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ముందు వరుసలో నిలిచారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జమీల్, పట్టణ ఉపాధ్యక్షులు కనకం రాజు, గుడ్ల రమేష్, సంగి సదానందం, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్ సేవాదల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, పట్టణ సేవాదళ్ అధ్యక్షులు ఉదయ్, మంద తిరుమల్ రెడ్డి, కిరణ్ నర్సోజి మహంత్ అర్జున్‌లు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించడం అభినందనీయం

**::: మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2 : ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలకు వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కాటి పెల్లి రాంరెడ్డి అందించిన స్టాండ్ ఫ్యాన్, తాటిపాముల వెంకటి కుమారులు అందించిన వీల్ చెర్ ను హాస్పిటల్ కు అందించారు. అనంతరం దాతలను వైద్యులు ఘనంగా సన్మానించారు. సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి,వైద్యులు వోడ్నాల రజిత,అనిల్, శ్రీకాంత్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, లయన్స్ సభ్యులు ఏద్దండి దివాకర్, కట్కాకం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్, బొడగం అంజిరెడ్డి, బెక్కం తిరుపతి, సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిద్దాం

**మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు**



మందమర్రి జూన్2: వార్త మిర్రర్ ప్రతినిధి : ఒక మార్పు అభివృద్ధి మలుపు అనే నినాదంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనించేలా కృషి చేద్దామని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు అన్నారు. 100 రోజుల ప్రణాళిక అవగాహన కార్యక్రమాన్ని పురస్కరించు కొని సోమవారం పట్టణ మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ మీదుగా రామన్ కాలనీ, నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుండి ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో మొత్తం 50 అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, మొదటి రోజైనా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు, వనమహోత్సవాలు, ఇంకుడు గుంతల నిర్మాణం మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వందరోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ ఎంపిక చేసిన ఏరియాలో పర్యటించి, వార్డు ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఇంటింటికి సర్వే నిర్వహించి, ఇంటి నెంబర్ లేని వారికి నెంబర్లు జారీ చేయడం, ఇండ్లలో నివసించే చిన్న చిన్న వ్యాపారులను గుర్తించి వారికి వ్యాపార లైసెన్స్ జారీ చేయడం, కాలనీలు, బస్తీలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటివి ఈ ప్రణాళికలో భాగంగా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎం సుమతి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బంగారు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి, హెల్త్ అసిస్టెంట్ ఎంఎ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు రాజ్ కుమార్, ఈ వసంత్, పున్నం చందర్, విమల రాణి, 24 వార్డుల వార్డుఅధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ, సిస్టం మేనేజర్ శిరీష్, డాటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, సిస్టం అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, మెప్మా సిబ్బంది, 24 వార్డుల రిసోర్స్ పర్సన్లు, ఓబీ లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



మందమర్రి జూన్ 2: వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ ఆవిర్భావ వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో సోమవారం బీజేపీ పట్టణ నాయకులు కొలేటి శివ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు సీనియర్ నాయకులు రామటెంకి దుర్గరాజు తెలంగాణ అమరవీరు లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఎంపీల కృషితోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం బిజెపి అనేక ఉద్యమాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. నాయకులు బొద్దున ఓం ప్రకాష్, పిట్టల రాజమౌళి, చిల్లారపు సదానందం, పారిపెల్లి శ్రీనివాస్, చెలిమేటి చంద్రమౌళి, రాం కృష్ణయ్య, మొగిలి మల్లేష్ లు పాల్గొన్నారు.

**మార్కెట్ ఏరియాలో...**

పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు డివి దీక్షితులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాయ రమేష్, పిట్టల సుధాకర్, కలువల అశోక్, మర్రి ఐలయ్య లు పాల్గొన్నారు.

# లాలాపేట్, అడ్డగుట్టలో బస్తీ బాటలో స్థానిక సమస్యలు తెలుసుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జూన్ 2 ..జీహెచ్ఎంసీలో నిధులు లేక ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి ఆరోపించారు. లబస్తీ బాట కార్య క్రమంలో భాగంగా తార్నాక డివిజన్లో ఆయన జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ అధికా రులతో కలిసి బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసు కొని కొన్ని అప్పటికప్పుడే పరిష్కరించగా కొన్నింటిని త్వరిత గతిన పరిష్కరించాలని సంభందిత అధికారులను మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాందారు. ఎక్కడ చూసినా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలే కనిపిస్తున్నాయన్నారు. అంతకు ముందు లాలాపేట ఇందిరానగర్, బి కాలనీలో మంత్రి కిషన్ రెడ్డి బస్తీ కార్యక్రమాల్లో జిహెచ్ఎంసి అధికారులు, జలమండలి అధికారులు విద్యుత్ అధికారులు, వలు విభాగాల అధికారులు కేంద్ర మంత్రి వెంట ఉండి ప్రజల ద్వారా వస్తున్న సమస్యలను నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో పౌర సేవలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు జిహెచ్ఎంసి అధికారులు సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం నాయకులు రాములు గుప్తా స్థానిక సమస్యలపై మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సర్కిల్ డిసి సుభాష్, జలమండలి డిజీఎం సరిత, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, మాజీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కన్వీనర్ కందడి నాగేశ్వర్ రెడ్డి, నాయకులు తార్నాక డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, వీరన్న, నాయకులు సుక్క గణేష్ ముదిరాజ్, పోచయ్య యాదవ్, వేణు యాదవ్, కనకట్ల హరి, యూ, శారద మల్లేష్, రామువర్మ, జమ్మికుంట వేణు, విద్యుత్ ఏ డి ఈ మహేష్ కుమార్, లాలాగూడ ఏఈ కిష్టయ్య, సికింద్రాబాద్ సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసిల్దార్ అరుణ,పి. బిక్షపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రమోద్ రామకృష్ణ ప్రకాష్ గౌడ్ మహిళా నాయకులు అనిత పి సత్యవతి అనూష మమత ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,



## నేటి నుండి రెవిన్యూ సదస్సులు : ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ



మిర్యాలగూడ , జూన్ 2:-(వార్తమిర్రర్) : మిర్యాల గూడ మండలంలో ఈ నెల 3 నుండి 19వరకు గ్రామా ల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు మిర్యాల గూడ ఇంచార్జి తహసీల్దార్ ఎం.శ్రీనివాసశర్మ తెలిపారు. మండలంలోని 24 రెవిన్యూ గ్రామాల్లో భూభారతి చట్టం, ఆర్ఓఆర్ గురించి అవగాహన కల్పించనున్నా మని ఆయన తెలిపారు. ఈ నెల 3 న తుంగపాడు, తక్కెళ్లపాడు గ్రామపంచాయతీల్లో, 4న నర్సింలుగూడెం, హైదలపురం మిర్యాలగూడ రైతువేదికలో, ఈ నెల 5న చింతపల్లి, తడకమళ్ళ, 6న యాద్గారుపల్లి, కొత్తగూడ, 9న గూడూరు, ఉట్లపల్లి, 11న బి.అన్నారం, గొగువారిగూడ, 12న ఆలగడప, జప్తివీరప్పగూడెం, 13న వెంకటాద్రిపాలెం, రాయినిపాలెం, 16న ములకలకాల్వ, రుద్రారం గ్రామపంచాయతీ భవనాల్లో, 17న మిర్యాలగూడ రైతు వేదిక, చిలపురం గ్రామపంచాయతీలో, 18న ఐలాపురం పంచాయతీ భవనంలో సదస్సులు నిర్వహించనున్నట్టు తాను డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి. రామక్రిష్, సీనియర్ అసిస్టెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్ అనితలు పర్యవేక్షణ జరుపుతారని ఆయన తెలిపారు. ప్రజలు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దేవరకొండ జూన్ 02 వార్త మిర్రర్ :తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డిఅనంతరం మాట్లా డటం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కా ర్యదర్శి వలమల్ల ఆంజనేయులు,మండల కార్యవర్గ సభ్యులు జూ లూరి వెంకట్రాములు, నీలా వెంకటయ్య, ఎండీ మైనొద్దీన్, పట్టణ సహాయ కార్యదర్శులు తోటపల్లి నాగేష్,జూలూరి జ్యోతిబస్,శాఖ కార్యదర్శులు కందుకూరి శ్రీను, ఏషామోని మల్లేష్,వేంకటాద్రి నాయకులు గంగలి పుల్లయ్య, కిన్నెర భారీములు, రాజమల్లయ్య, రేణిగుంట శ్రీనివాస్,కొండోజు ఆనంద చారి,ముడిగా మల్లయ్య,కె రమేష్, ఎస్ లక్ష్మణచారి, పంగ కృష్ణయ్య పాల్గొన్నారు.

## మూసివేసిన పాఠశాలలను పునః ప్రారంభించాలి

**ఉమ్మడి నల్లగొండ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్**



దేవరకొండ జూన్ 02 వార్త మిర్రర్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో ఉన్నటువంటి 300 ప్రాథమిక పాఠశాలను మూసి వేయడాని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తూ సోమవారం రోజున మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హాస్టల్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో చాలా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు అంపశయ్యపై ఉన్నాయని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆరోపిస్తుంది. నల్లగొండ జిల్లాలో సుమారు 300 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి ఇంకా 100 పాఠశాలలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. ఒక్క దేవరకొండ నియోజకవర్గంలోనే 130 పాఠశాలలు మూసి వేయబడ్డాయి అంటేనే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ విధంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల కాలంలోనే దేవరకొండ నియోజకవర్గం సంబంధించిన బంజారా నాయకులు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి హ్యాబిటేషన్లో బడి ఉండాలి మూసివేసిన బడులను తెరిపిస్తాము అని ప్రకటనలు చేస్తుంది మరోవైపు అధికారులు పాఠశాలలు మూసి వేస్తున్నారు. జిల్లా కలెక్టర్ గారు స్వయంగా విచారణ జరిపించి హాబిటేషన్లో బడి ఈడు పిల్లలున్న ప్రతి బడిని తెరిపించాలి అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుంది. లేకపోతే సమగ్ర కార్యాచరణ ప్రకటించి ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తామని ప్రకటించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తుందని ఆరోపించడం జరిగింది. బడిబాటలాంటి ఆర్భాటమైన కార్యక్రమాలు నిర్వహిచి కేవలం టీచర్లపైనే బాధ్యత పెట్టడం సరి అయిన చర్య కాదు అని పేర్కొనడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో గురుకుల పాఠశాలలో అమలు చేసే మెనూ అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర హాస్టల్స్ కన్వీనర్ తులసిరామ్, మోడల్ కళాశాల జాయింట్ సెక్రెటరీ వినయ్, సాయి, హేమసుందర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## దివంగత సుక్క అర్చనకు ఘన నివాళులు అర్పించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2... లాలాపేట్ లో నివాసం ఉండే బిజెపి రాష్ట్ర నాయకులు సుక్క గణేష్ ముదిరాజ్ సోమవారం నివాసానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేరుకున్నారు. ఇటీవల సుక్క గణేష్ ముదిరాజ్ సతీమణి దివంగత సుక్క అర్చన మరణించిన తెలిసిందే. దీంతో సుక్క గణేష్ నివాసానికి చేరుకున్న మంత్రి దివంగత సుక్క అర్చన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం వారి కుటుంబ సభ్యుల తో ఆయన మాట్లాడారు.



## చిన్నారిని ఆశీర్వదించిన స్నేహ యూత్ నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 02 : చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన స్నేహ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఒరగంటి నరసింహ – శోభారాణి దంపతుల కుమార్తె సహస్ర హాఫ్ శారీ ఫంక్షన్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో లో జరిగింది. ఈ సందర్భంగా స్నేహ యూత్ అధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ సభ్యులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో బొబ్బిళ్ళ సుభాష్, తొర్పునూరి మల్లేశ్, బొబ్బిళ్ళ రాజేందర్, ఎర సాని సతీష్, ఒరగంటి ముత్యం గౌడ్, చింతల సంజీవరెడ్డి, ఎండి ఫయుం, తొర్పునూరి పరమేష్, చింతల నరేందర్ రెడ్డి, గణేష్, రాజు, ఒరగంటి వెంకటేష్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# ఎందరో అమరుల త్యాగాలఫలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



మిర్యాలగూడ, జూన్ 2 :-( వార్త మిర్రర్) : అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్,తెలంగాణా ఉద్యమ కారులు నారాయణరెడ్డి,డేగ వీటి,సాగర్ లు తెలిపారు.తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు లో హైదరాబాద్ గన్ ఫౌండ్రి లోని తెలంగాణ అమరుల స్థూప నిర్మాణ పోలిక లతో అనేక ఆర్థిక, ఒత్తిడి లకు తట్టుకొని స్థూప నిర్మాణం చేసుకొని గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర ఆవిర్భావన సందర్భంగా తెలంగాణ జేఏసీ జెండాను ఎగరవేసి, కొవ్వొత్తులతో తెలంగాణ ఉద్యమ అమరులకు నివాళులర్పిస్తారు. సంబడ వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వడంతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు ప్రకటన తప్పలేదని అన్నారు. సకల జనుల సమ్మె కాలంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ అనేక కార్యక్రమాలకు అండగా ఉండటం అభినందనీయమని అన్నారు . ఈ కార్యక్రమంలో మారం శ్రీనివాస్,మాలోత్ దశరథ్ నాయక్,అరుణ,వెంకన్న,బంటు వెంకటేశ్వర్లు, జయరాజు,బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షోయబ్,ఖాదర్,హరి,రమేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.